APTEL/25/A2843

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 01    సంచిక : 26    ప్రకాశం, సోమవారం 20-10-2025    పేజీలు : 4    వెల. 2 /

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

## చోరీ అయిన మొబైల్ ను ఛేదించి తిరిగి బాధితుడికి అప్పగించిన బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి



క్రైమ్ కౌంటర్ న్యూస్....ప్రకాశం జిల్లా.... బేస్తవారిపేట మండలం చెన్నుపల్లి గ్రామానికి చెందిన షేక్ రసూల్ తన వ్యక్తిగత పనుల మీద బేస్తవారిపేట వెళ్లగా అక్కడ అతని మొబైల్ చోరీకి గురైంది బాధితుడు రసూల్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా రోజులు గడవక ముందే పోలీసులు తమదైన శైలిలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి చేదించి తన మొబైల్ ను బాధ తిడికి అప్పగించిన ఎస్సై రవీంద్రారెడ్డికి ఫిర్యాదుదారుడు ఇంత తొందరగా తన సెల్ ఫోన్ అందించినందుకు సంతోషంతో రసూల్ కృతజ్ఞతలు తెలిపారు.....

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల ఉద్యమం కార్యక్రమం..



క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా.... మార్కాపురం పట్టణం ఒకటవ బ్లాక్, జువి చెట్టు వద్ద జరిగింది... ఈ కార్యక్రమాని కిముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు , వైసిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి , వైసీపీ నెల్లూరు పార్లమెంటు పరిశీలికులు జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు....

## వైయస్సార్సీపి రాష్ట్ర అనుబంధ కమిటీ నియామకం



క్రైమ్ కౌంటర్ న్యూస్.... ప్రకాశం జిల్లా.... రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శిగా పిన్నెబోయిన సత్యనారాయణ యాదవ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గానికి చెందిన నాయకులను రాష్ట్ర అనుబంద విభాగ కమిటీలలో వివిధ హెూదాలలో నియమించినట్లు పార్టీకేంద్ర కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర విద్యార్థి విభాగ కార్యదర్శిగా మాజీ మండల కన్వీనర్ పిన్నెబోయిన సత్యనారాయణ యాదవ్ ను నియమించినట్లు పార్టీ కార్యాలయం తెలిపింది. ఈ మేరకు పిన్నెబోయిన సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ నాకు ఈ పదవి అవకాశం కల్పించిన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు....

# దివ్యాంగుల సంస్థ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి.. నెల్లూరులో సదస్సులో నేతల విజ్ఞప్తి

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు , వయోవృద్ధుల సహాయ సంస్థ ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా ఆ సంస్థ సంఘ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. నెల్లూరు విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయంలో ఆ సంఘం ప్రాంతీయ సదస్సు ఆదివారం జరిగింది. జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మహమ్మద్ అయుబ్ జ్యోతి ప్రజ్వలనముతో సభ ప్రారంభమైంది. ఈ సదస్సుకు ప్రధాన కార్యదర్శి ఎస్ ఈశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ సలహాదారు కె ఈశ్వరరావు మాట్లాడుతూ సంస్థలో ఏళ్ల తరబడి పని చేసిన ఉద్యోగులు పదవీ విరమణ బెనిఫిట్స్ తో పాటు హైయర్ పెన్షన్ అందక నానా యాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో కొన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతోపాటు యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తుందని అన్నారు. మిగిలిన అపరిత అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలి

సమస్యలుజి

రెండేళ్లకు జీతభత్యాలు చెల్లించాలి

– ఉపాధ్యక్షుడు కే సిహెచ్ రమణయ్య

గత ప్రభుత్వంలో ఉద్యోగుల పదవీ విరమణ వయసును 60 నుంచి 62 కు పెంచినట్లు తెలిపారు. అయితే ఈ సంస్థ ఉద్యోగులకు వర్తింపజేయకపోవడంతో



పలువురు ఉద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు వివరించారు. గౌరవ కోర్టు వారు ఆదేశాలు ప్రభుత్వం ఉత్తర్వులుతో 2ఏళ్ల పాటు జీతభత్యాలు లేకుండా పనిచేసినట్లు తెలిపారు. అయినా ఈనాటికీ సంబంధిత జీతభత్యాలు చెల్లించకపోవడంతో సదరు కుటుంబాలు అల్లాడుతున్నాయని ఉపాధ్యక్షుడు రమణయ్య పేర్కొన్నారు. అరియర్స్ డి ఏ లు చెల్లించాలి: సలహాదారు కె. ఈశ్వరరావు మాట్లాడుతూ– ఆర్ పి ఎస్2005,2009, 2010,2011,ఆర్ పి ఎస్ లకు సంబంధించిన డీఏ బకాయిలను చెల్లించాలని పేర్కొన్నారు.



క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా...

మార్కాపురం. నాయుడు బజార్ లోని శ్రీ సాయి మణికంఠ జిమ్ 15వ వార్షికోత్సవం ...

వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కందుల రామిరెడ్డి మరియు పట్టణ సిఐ సుబ్బారావు..

మణికంఠ జిమ్ నుంచి నాలుగు మాడవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించిన జిమ్ నిర్వాహకులు ....

## జిల్లా బీసీ సెల్ విభాగ కార్యనిర్వాహక సభ్యుడుగా.. పిన్నిక రత్తయ్య



పామూరు, అక్టోబర్ 19, క్రైం కౌంటర్ వైఎస్సార్‌సీపీ ప్రకాశం జిల్లా బీసీ సెల్ విభాగం కార్యనిర్వాహక సభ్యుడుగా కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తిరగలదిన్నె గ్రామానికి చెందిన పిన్నిక రత్తయ్య ని నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి శనివారం అధికారకంగా ప్రకటించారు. ఇందుకు సహకరించిన పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైయస్ జగన్ మెహన్ రెడ్డి, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ,నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ,పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ,రీజనల్ కో–ఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరావు కి మరియు పామూరు మండల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినట్లు పిన్నిక రత్తయ్య తెలిపారు.

## రేపు ఒంగోలులో జరగనున్న, మీకోసం రద్దు...

కలెక్టర్ పి. రాజబాబు...



క్రైమ్ కౌంటర్ న్యూస్ ... ప్రకాశం జిల్లా....దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజైనందున తేది. 20.10.2025 న సోమవారం ఒంగోలు పిజిఆర్ఎస్ హాల్లో జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించగలరని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.....

## చెడుపై మంచి సాధించిన విజయమే దీపావళి

## ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టీ.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, నియోజకవర్గంలోని ప్రజలందరికీ దీపావళి సందర్భంగా శుభములు కలగాలని ఆశిస్తూ మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ శుభాకాంక్షలను తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దేశవ్యాప్తంగా దీపావళి జరుపుకుంటారని, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి చీకటి ప్రారదోలి వెలుగులను ప్రసాదించిన దీపావళి అందరి జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు అందరూ ఆనందముతో దీపావళి జరుపుకోవాలని ఆకాంక్షించారు. దీపావళి బాణాసంచా కాల్చేటప్పుడు ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకొని భద్రతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలను తెలియజేశారు..



